# అన్నింటియందున్న ఆత్మ ఒక్కటే

మానవుడు ఎన్ని భౌతిక విద్యలు నేర్చినప్పటికి చిత్తశుద్ధి ఒక్కటి లేకుండిన ఆత్మతత్త్వాన్ని అర్థం చేసుకోలేడు. మానవుడు ఎన్ని డిగ్రీలు సంపాదించినా, టైటిల్సు పొందినా చిత్తశుద్ధి లేకుండిన తనను తాను గుర్తించుకోలేడు.

**వేదవేదాంగములు వల్లెవేసియున్న**
**గద్య పద్యంబులను గూర్పగలిగియున్న**
**చిత్తశుద్ధియె లేకున్న చెడునువాడు.**

కనుక వేదవేదాంగ విద్యలు నేర్చటంగాని, శాస్త్రములు వల్లె వేయటంగాని, పద్య గద్యములను కూర్పకలిగినా చిత్తశుద్ధి లేనివాడు కేవలం ఒక గ్రామఫోను వంటివాడు. కన్నులున్నవాడు కనులు తెరుస్తే జగత్తులోనున్న కొన్ని వస్తువులనైనా చూడగలడు. ఎంత గొప్ప పండితుడైనా కన్నులే లేకుండిన దగ్గరనున్న వస్తువును కూడా తాను చూడలేడు. గాఢనిద్రలో ఉన్నవాడు మహాఘనుడైనప్పటికిని ఏవస్తువును కూడ జాగ్రదవస్థలోనున్న జగత్తును చూడలేడు. ఏ విద్యలు తెలియని అమాయకుడు మేలుకున్నప్పటికి జగత్తును చూడగలడు. అదేవిధంగా మానవుడెన్నియో సాధనలు చేస్తున్నాడు. ఆధ్యాత్మికంగా ఎన్నియో పరిశోధనలు సలుపుతున్నాడు. జపతపాది యాగములను ఆచరిస్తున్నారు. ఎన్ని చేసినప్పటికిని లోపల చిత్తశుద్ధి మాత్రం అత్యవసరం. అది లేకుండిన ఆధ్యాత్మికములోపల ఏమాత్రం ముందంజవేయలేడు.

ఆత్మతత్త్వము తానే అయిఉన్నాడు. తనను తాను గుర్తించుకోలేకపోటానికి కారణం ఏమిటి? చిత్తశుద్ధి లేకపోవటమే. నివురుగప్పిన నిప్పువలె ఆత్మ వికారమనే నివురుతో నిండి ఉంది. పైన కప్పబడిన నివురును తీసవేసినప్పుడు నిప్పు సహజంగానే కనుపిస్తుంది. అదేవిధంగా అహంకారము, మమకారము రెండు కప్పబడటం చేత మానవత్వంలోనున్న ఆ దివ్యత్వమనే ఆత్మతత్త్వాన్ని గుర్తించుకోలేక పోతున్నాడు. ఈ అహంకార అభిమానములను

srisathyasaivachanamrutam

నిర్మూలంగావించినప్పుడే ఈ ఆత్మను తాను తానుగా గుర్తిస్తాడు. మానవునకు అహంకారము మహా ప్రమాదము. ఏది లేకపోయినా కొంతవరకు జీవించవచ్చునుగాని అహంకారము చేత మానవత్వాన్ని కొంతవరకు నిర్మూలం గావించుకుంటున్నాడు. ఈ అహంకారమునకు మూలకారణమేమిటి? ధనమా లేక విద్యనా లేక బలమా? ఏదీకాదు. ఇవన్నీ క్షణభంగురములు. అయితే ఈ అనిత్యము, అశాశ్వతము అయిన దానిని ఆధారం చేసుకొని నిత్యసత్యమైన దివ్యత్వాన్ని విస్మరిస్తున్నాడు మానవుడు.

మానవునకు, పశువునకు ఏమాత్రం వ్యత్యాసము లేదు. పశువుకు భార్య బిడ్డలుంటున్నారు. మనిషికి భార్య బిడ్డలుంటున్నారు. పశువు త్రాగుతోంది, తింటున్నది. మనిషి త్రాగుతున్నాడు, తింటున్నాడు. పశువు నిద్రిస్తుంది ఆకలి అనుభవిస్తోంది. మనిషి కూడా నిద్రిస్తున్నాడు, ఆకలి దప్పులను అనుభవిస్తున్నాడు. పశువుకూ కొన్ని ఆశలుంటున్నాయి. ఇంక చతుష్పాద పశువుకు, ద్విపాదపశువుకు ఏమిటి వ్యత్యాసము? జంతూనాం నరజన్మ దుర్లభమ్. నరుడుకూడా ఒక జంతువుతో చేరినటువంటివాడే. అయితే ఈ జంతువులో ఉన్న భావాలు ఉన్నతమైన స్థాయికి చేరినప్పుడే మానవుడౌతాడు. ఈనాడు మానవునిలో స్వార్థము స్వప్రయోజనము ఈరెండు పెద్ద పిశాచాలవలె చేరిఉంటున్నాయి. తద్వారా జగత్తునే మరచిపోతున్నాడు. మానవుడు జగత్తులో జన్మించినవాడు ఆదర్శప్రాయుడైన మానవునిగా రూపొందాలి. అందుకు తగిన సద్గుణములు, సదాలోచనలు, సత్ప్రవర్తనలు అభివృద్ధిగావించుకోవాలి. ఇతరులకు చెడు జరిగే విధంగా మనం పాల్గొనరాదు. వారిని lead చేయకూడదు. ఈనాటి మంచికులములో పుట్టినవారు కొందరు దురభ్యాసములచేత, స్వార్థము చేతను bad lead చేస్తున్నారు. ఇలాంటి వారు పశువులకన్నా హీనమైనవారు. వీరంతా కేవలం మనసును మాత్రమే అనుభవిస్తున్నారు. మనసుననుభవించేవాడు పశువుతో సమానము. బుద్ధిని అనుభవించేవాడు పశుపతితో సమానము. ప్రతిదానికీకూడా ఒక discrimination ఉంటుంది. It is right or wrong? Is it good or bad అనే discrimination చెయ్యాలి. మానవుడు discriminationలో పూర్తి fail అయిపోతున్నాడు. కేవలం చిన్నచిన్నవాటికి లోబడిపోతున్నాడు.

**సత్సంగంలో ఉండండి**



srisathyasaivachanamrutam

మానవుడు master కావాలిగాని slave కాకూడదు. ఈనాడు senses కంతా save అయిపోతున్నాడు. Mind కి దాసుడు అయిపోతున్నాడు. ఇంక వాడు master ఎలా కాగలడు? Master అనగా మన sensesకు మనం master గా ఉండాలి. మన controlలో పెట్టుకోవాలి sensesను. అప్పుడే నీవు master కాగలవు. నీవు master కాకుండా బానిసైపోతే ప్రపంచానికే దుర్మార్గమును అందించినవాడవవుతావు. కైక మహారాణి ఆమె Master. కాని మంథర ఆమె servant. Servantకు దాసురాలైపోయింది. చూశారా? కైక తన servant ను తన controlలో పెట్టుకోవాలి. కాని servant controlలో master పోయినప్పుడు ప్రపంచములో చెడ్డపేరును పొందింది. కనుకనే మానవత్వంలో దుర్భావములు, దుశ్చింతలు ప్రవేశించరాదు. చెడ్డమాటలు చెప్పకూడదు. చెడ్డమాటలు వినకూడదు. చెడ్డమాటలు తలవ కూడదు. చెడ్డపనులు చేయకూడదు. దీనికి నలుగురు ఆదర్శములు.

మంథర చెడ్డమాటలు చెప్తూతూ వచ్చింది కైకకు. అనగా శ్రీమన్నారాయణుడైన రామచంద్రమూర్తిని అరణ్యానికి పంపటానికి తగిన దుర్బోధలు చేసింది. రామునిలో లేని దుర్గుణాలను కైకకు బోధించింది. రాముడు మహాసద్గుణవంతుడు. అలాంటి సద్గుణవంతుడైన రాముని యందుకూడా దోషములను నిర్మించింది. అలాంటి మాటలనుకైక వినింది. చెప్పినటువంటి మంథరను ఎవరూ గౌరవించటం లేదు ఈనాడు లోకంలో. విన్నటువంటి కైకను కూడా ఎవ్వరూ గౌరవించటం లేదు. ఆ స్త్రీలయొక్క పేర్లను ఎవరూ పెట్టుకోటం లేదు. ఎవరైనా స్త్రీలలో కైక అని ఉంటున్నారా? ఎవరైనా స్త్రీలలో మంథర అని ఉంటున్నారా? ఆ చెడ్డ పేర్లు కూడా మాకక్కరలేదని ఆ పేరునుకూడా దూరం చేసుకున్నారు. కనుక ఈనాడు చెడ్డ మాటలు చెప్పేవారు మంథరతో సమానము. ఈ చెడ్డమాటలు వినేవారు కైకతో సమానము.

ఇంతే కాకుండా నిరంతరము మంచివారిపైన చెడు సంకల్పాలు అభివృద్ధి పరచుకుంటూ ఆ చెడ్డ చేత ధర్మమూర్తులైన వారిని కూడా దుర్మార్గులుగా, అధర్మ మూర్తులుగా భావిస్తూ వచ్చారు. దుర్మార్గులైన కౌరవులు నిరంతరము ధర్మ మూర్తులైన పాండవుల చెడును తలుస్తూ వచ్చారు. ఎప్పుడు పాండవులు హీనమైపోతారా, ఎప్పుడు పాండవులు నశించిపోతారా ఎప్పుడు పాండవుల రూపనామం లేకుండా పోతుందా అని చెడ్డనే చింతిస్తూ వచ్చారు. అతనే

srisathyasaivachanamrutam

దుర్యోధనుడు. పురుషులలో ఎవరైనా దుర్యోధనుడు అని పేరుపెట్టుకున్నారా? ఎందుకంటె చెడు తలంపులు ఉండటం చేత వారు దుర్యోధనునితో సమానము. ఆ దుర్యోధనుడు నిరంతరము దుఃఖమునకే గురైపోతాడు.

ఇంక చెడ్డకార్యములు చేయటము. మహాశక్తి సంపన్నుడు రావణుడు. అతడు ఎంతో భక్తిశ్రద్ధలతో తపస్సు గావించినవాడు. ఎన్ని ఉండి ఏమి ప్రయోజనము. పరస్త్రీ అపహరణ మహాపాపము. ఇంతకంటె దుర్మార్గుడు మరొకడు లేడు. ఇలాంటి వారిని షూట్ చెయ్యాలి. అందువల్లనే భగవంతుడు రామావతారము ఎత్తి ఆ రావణుని సంహరించాడు. ఎంత భక్తి ఉండియేమి ప్రయోజనము? ఎన్ని సద్గుణములుండి ఏమి ప్రయోజనము. పరస్త్రీని అపహరించటము మహాపాపము. అంతకంటె మహాపాపము యింకొకటి లేదు. మానవాకారం ఉండవచ్చునుగాని వారు మహారాక్షసులే. ఆ రాక్షసత్వాన్ని హతమార్చే నిమిత్తమై రాముడు అవతరించాడు. అలాంటి రావణ అనే పేరు మగవారెవరన్నా పెట్టుకుంటున్నారా? అలాంటి దుర్మార్గుల ముఖము కూడా చూడరు. అందువలనే వారి పేరు ఎవరూ పెట్టుకోరు. మానవాకారం ఉండవచ్చును. కానీ మానవుడౌతాడా? కానేకాడు. కనుక ఆకారం మానవత్వానికి గుర్తు కాదు. ఆచారం మానవత్వానికి గుర్తు.

**జగతిని జీవించువాడు మనుజుడు కావలె మొదట**
**దనుజులందు దుష్టత్వము పొగడువాడు చవట**
**బ్రహ్మ విద్యనేర్చి ఇచట అధ్యాత్మను గనుగొనుట**
**రాజయోగమునకు బాట యిదియె శృతులు చెప్పుమాట**

కనుకనే ఈ వేదప్రమాణమనేది ఎంతయో పవిత్రమైన మార్గాన్ని అనుసరింప చేసింది. కనుక మానవుడు ఆత్మస్వరూపుడే. ఈ అహంకార మమకారములచేత కప్పబడి తాను మానవునిగా భావిస్తున్నాడు. ఈ అహంకార మమకారములను నిర్మూలం గావించినవాడు సాక్షాత్తు ఆత్మ స్వరూపుడుగానే ఉంటాడు.

ఒకచిన్న ఉదాహరణ. ఘటములోపల సూర్యునియొక్క ప్రతిబింబము కనిపిస్తోంది. ఘటము ఉండినా లేక పోయినా, జలము ఉండినా లేకపోయినా, జలము స్థిరముగా ఉండినా

sri sathyasai vachanamrutam

లేకపోయినా సూర్యునియొక్క ప్రతిబింబమునకు ఏమాత్రం లోటు ఉండదు. ఎప్పుడూ ఆ యొక్క reflection ఉంటుంది. జలము ఉండినప్పుడు కనిపిస్తుంది. జలము లేకుంటే కన్పించదు. ఆత్మ అనేది సర్వత్ర ఉంటున్నది. చిత్తశుద్ధికలవానియందు అది చక్కగా ప్రతిబింబిస్తుంది. ఇక చంచలత్వానికి మూలకారణం ఏమిటి? ఇప్పుడు జలములో సూర్య ప్రతిబింబము కనిపిస్తోంది. అయితే ఆ జలము స్టడీగా ఉన్నప్పుడు ఆ సూర్యబింబంకూడా స్టడీగా ఉంటుంది. ఐతే water కొంచెం కదిలితే ఆ reflection కూడా కదులుతుంది. కాని real sun కదలటంలేదు. ఆ reflection ఉన్న జలము కదలటం చేత సూర్యుడు కూడా కదులుతున్నాడని మనం భావిస్తున్నాము. కానీ భగవంతుడు కదిలే వాడుకాదు. నిర్గుణం, నిరంజనం, సనాతనం, నికేతనం, నిత్యశుద్ధ నిర్మల స్వరూపిణం. తాను ఎప్పుడూ కూడా అచలంగానే ఉండేవాడు.

**భగవంతుడు హృదయవాసి**

భారతీయ సంస్కృతియందు ఈశ్వరుడు కైలాసవాసి అన్నారు. ఈ కైలాసము ఎక్కడ ఉన్నదీ అంటే హిమాచలములో అన్నారు. హిమాచలమంటే ఏమిటి? హిమమనగా చల్లదనము. అచలమనగా కదలనటువంటిది. హిమమనగా మన హృదయంలో శాంతి. ఆ శాంతి అనేదే చల్లదనము. అది కదలనిదిగా ఉన్నప్పుడు అదే అచలము. కాబట్టి హిమాచలమనగా మహా పవిత్రమైన, పరిశుద్ధమైన, నిశ్చలమైన మన హృదయమే హిమాచలము. అక్కడే ఉన్నాడు ఈశ్వరుడు. కాబట్టి ఏ హృషీకేశకో పోనక్కరలేదు. హిమం పవిత్రం చల్లదనము, అచలం చలించనిది. చలించని మనస్సు భ్రమించని దృష్టి. స్థిరమైన భావము అదే మన హృదయము. అక్కడే ఉంటున్నాడు భగవంతుడు. కనుక భగవంతుడెక్కడో లేదు. మన మనస్సు చలించటం చేతనే ఈ యొక్క ప్రతిబింబాలు చలించినట్లుగా కనుపిస్తున్నాయి.

విద్యార్థులు చక్కగా గుర్తించవలసిన విషయం. పుట్టినవాడు బాలుడైనా కాని నేను అనే పదం అక్కడే ఉంది. వృద్ధుడైనా నేను అనేది ఉంది. బాల్యము నుండి వృద్ధత్వం వరకు శరీరం మారిపోతున్నదిగాని ఈ నేను అనేది మారటం లేదు. ఆ మారనటువంటి 'నేను' నీవు. ఈ బాల్యము, యవ్వనము, వార్ధక్యము మారుతున్నాయి. కాని నేను అనే పదమునకు బాల్యము,

srisathyasaivahanamrutam

యవ్వనము, వార్ధక్యమునకు ఏమాత్రం సంబంధము లేదు. ఈ నేను అనేది అందరిలోనూ ఉంటుంది. కాబట్టి అందరియందు ఉన్న ఆ నేను అనేదే ఆత్మ. కనుక వారి రూపనామములు వేరువేరుగా ఉండవచ్చు. చూడండి జాగ్రత్ స్వప్న సుషుప్తి. ఈ జాగ్రత్ స్వప్న సుషుప్తి మారుతున్నాయి. జాగ్రత్తలో ఉన్నవాడూ నేనే. స్వప్నములో ఉన్నవాడూ నేనే. సుషుప్తిలో ఉన్నవాడూ నేనే. జాగ్రత్ స్వప్న సుషుప్తులు మారినాయి గాని 'నేను' అనేది మారలేదు. కనుక ఏది మారనిదో అదే నీవు. మారనటువంటిదే ఆత్మతత్త్వము. కనుక అట్టి ఆత్మతత్త్వాన్ని గుర్తించటానికి మానవత్వములో ఉన్న ఈ కోతి బుద్ధులను దూరం చేసుకోవాలి. ఈ కోతి బుద్ధులకు మూలకారణం ఏమిటి? పూర్వజన్మలో వాడు కోతై పుట్టాడన్నమాట. దాని వేషములింకా వీనిలో నిలిచిఉన్నాయి. ఎందుకంటే చేతిపైన ఒక కురుపు లేచింది ఆ కురుపు మానిపోయినా దాని మచ్చ అక్కడ ఉంటుంది. అదే విధముగా నీవు జన్మ మారినప్పటికి వాని బుద్ధులింకా నీలో ఉంటున్నాయి. కాబట్టి నేను క్రిందటి జన్మలో కోతిని. ఇకపైనైనా కోతిని కాకూడదు అని విచారణ చేసి నేను మనిషిని మనిషిని అనే భావాన్ని పెంచుకోవాలి. అదే మొట్టమొదట మనం realise చేయాలి. I am man not animal. I am man half truth. I am not animal half truth. ఈ రెండు half truthలు చేరి full truth అవుతుంది. అప్పుడే నీలో animal thoughts రాకుండా ఉంటాయి. I am man not an animal. Man అని చెప్పుకుంటున్నావు గానీ animalగా ప్రవర్తిస్తున్నావు. ఈ animal qualityని మనం control చేయటానికి I am not an animal. ఈ రోజుల్లో animal better animal ఒక సీజన్, ఒక రీజను ఉంటుంది. మనిషికి no season, no reason, worse than an animal. కనుక అలాంటి వానిని మానవునిగా భావించరాదు. కనుక మనం మానవునిగా ఉంటుండాలి.

మానవ. మ అనగా అజ్ఞానము. న అనగా లేకుండా. వ అనగా వర్తించటము అజ్ఞానం లేకుండా వర్తించేవాడే మానవుడు. మా అనగా కాదు. నవ అనగా క్రొత్త నేను కొత్తవాడిని కాదు. అనేక జన్మలనుండి వస్తున్నాడు పాతవాడనే నేను. మానవ. నవక్రొత్త, మ. కాదు. నేను క్రొత్త వాడను కాదు. ఇక్కడ ఇంకొకటి మానవ ఈ మానవత్వమనగా నవత్వముతో కూడినది. నవ అనగా ఆత్మ. ఈ ఆత్మయే పంచభూతములకు స్థానము. శబ్దస్పర్శ రూపరస గంధాదులు



srisathyasaivahini.org

ఆత్మనుండే ఆవిర్భవించినటువంటివే. ఆత్మనుండి ఆకాశము, ఆకాశము నుండి వాయువు, వాయువు నుండి అగ్ని, అగ్ని నుండి జలము, జలమునుండి భూమి. భూమినుండి మానవుడు, కడపటిదైన మానవునకు, మొదటిదైన ఆత్మకు సన్నిహిత సంబంధ బాంధవ్యము ఉంటుంది. ఈ హారము కడుతూ కడుతూ పోయినాము. కట్టకడపటికి నిల్పివేశాము. ఈ కడపటిది, మొదటిది రెండూ చేర్చినప్పుడే ఈ హారము తయారౌతుంది. కాబట్టి begining, end రెండూ చేరాలి. Beginning end, మానవ. ఈ మానవత్వం ఆత్మతత్త్వంలో చేరితే జీవితమనే garlend తయారౌతుంది. కనుక మనం ఈ garlend గా తయారు కావాలి. ఈ garlendలో రెండు రకాలున్నాయి. పుష్పములు అనేకముగా కనుపిస్తున్నాయి. కాని దారం ఒక్కటే. అన్ని పూలలో ఒకేదారం చేరిపోయింది. ఈ flowersలో మార్పులుంటున్నాయి. Yesterday మొగ్గ. ఈనాడు విచ్చింది. రేపు వాడిపోతుంది. ఈ flowerలో ఈ మార్పు ఉంటుంది. కాని yesterday దారమే. దారమే today దారమే Tomorrow దారంలో మార్పురాదు. అనేకత్వమైన జీవరాసులందు ఏకత్వమైన దారమనేది బ్రహ్మసూత్రంగా బయలు దేరింది. కాబట్టి అందరియందు ఉన్నసూత్రం ఒక్కటే. ఆ సూత్రమును సూత్రప్రాయముగా గుర్తించినప్పుడు మానవత్వము చక్కగా అర్థమవుతుంది. దీనినే బ్రహ్మసూత్రము అన్నారు.

**ధర్మమును విడనాడకండి**

భాగవతము, భారతము, భగవద్గీత, ఉపనిషత్తులు, బ్రహ్మ సూత్రములు ఇక్కడ భారతముయొక్క essence గీత. గీతయొక్క essence బ్రహ్మసూత్రము. ఈ వేదములయొక్క సారమే ఉపనిషత్తులు. ఈ ఉపనిషత్తులయొక్క సారమే గీత. కనుకనే నేను సర్వోపనిషత్ సారస్వరూపుడను. ఉపనిషత్తులన్నీ గోవులు. ఈ గోవు నుండి మనం పాలు పితకాలి. పాలు పితకాలంటే దానికొక దూడ ఉండాలి. దూడను చూస్తే కాని గోవు పాలివ్వదు. కనుక ఉపనిషత్తులనే గోవుల దగ్గర పవిత్ర హృదయుడైన మానవుడు బిడ్డవలె చూపించాడు. మానవులకంతా ప్రతినిధి అర్జునుడు. అర్జునుడనే దూడను చూపించి, కృష్ణుడనే cow boy పాలు పితికాడు. ఆ పాలే ఉపనిషత్ సారము. ఆ పాలు ఎవరికోసం? గోవు తనపాలు తాను త్రాగదు. ఇక దూడ బాగా త్రాగి గంతులు వేస్తుంది. దానికింక అవసరము లేదు. ఇక పితికే

sri sathyasai vahamrutam

వాడు నిత్య తృప్తుడు. కాబట్టి ఈ పాలు ఎవరికి? సుధీజనులకు అన్నారు. ఎవరు మంచి గుణవంతులుగా ఉన్నారో వారికి దీనిని నేను అందిస్తాను అన్నాడు.

మనము గుణములను పెంచుకోవాలంటే మన ధర్మాన్ని అనుసరించాలి. దేహమనేది ధర్మానుబంధం. ధర్మంకోసం వచ్చింది దేహం. దేహధర్మమనే దానిని మనం ఆచరణ ధర్మంలో ప్రవేశించి తద్వారా ఆత్మ ధర్మంగా రూపొందాలి. శరీర మాద్యంఖలు ధర్మసాధకం. కాలు దగ్గరనుండి తలదగ్గర వరకు ధర్మాన్ని ఆచరించాలి. కాలు కూడా సరియైన మార్గంలో పోవాలి. కన్ను కూడా సరియైన రీతిలో పోవాలి. అదే నిజమైన మార్గము అన్నారు. అదే పిల్లలకు నేను అప్పుడప్పుడు చెబుతూ ఉంటాను. See no evil. See what is good. Hear no evil. Hear what is good. Talk no evil. Talk what is good. Think no evil. Think what is good. Do no evil do what is good. That is the way to God. Always bad look, bad talk, bad hear, bad job అది animal లక్షణం. మానవత్వంలో భగవద్గీత చెప్పింది ఒక్కటే ఒక్కటి. చాలా మంది భగవద్గీత యోగాన్ని గురించి, భగవద్గీత భక్తిని గురించి చెప్పింది, భగవద్గీత జ్ఞానాన్ని గురించి చెప్పింది అని ఎన్నో చెప్తూ ఉంటారు. కాని దేనిని గురించి చెప్పలేరు. First శ్లోకము ధర్మక్షేత్రే.... తో Ist word ధర్మ. Last శ్లోకములో యత్ర యోగీశ్వర... మమ Last శ్లోకములో Last word మమ. మొదటిది ధర్మ. చివరది మమ. మమధర్మ. మానవుని ధర్మము మమధర్మము. మమధర్మము, నా ధర్మము. First head last feet, middle నాభి. అదే ధర్మ సంస్థాప నార్థాయ సంభవామి యుగే యుగే 'నేను వచ్చింది ధర్మ సంస్థాపనార్థము. ఆ ధర్మం కూడా నాభివలె మధ్యలో ఉంది. సర్వధర్మాన్ పరిత్యజ్య... నన్ను నీవు శరణు జొచ్చు. సర్వధర్మములు నాకు వదలిపెట్టు. నేను అన్నీ చూసుకుంటాను. అంతేగాని ఒకటి నాది, ఒకటి నీది అని desede చేయకూడదు.

ఈ partnership business అనేది భగవంతుడు ఒప్పుకోడు. నీదొక అర్థము షేరు నాదొక అర్థము షేరు అంటే జరగదు. ఫుల్ షేర్ తీసుకోవాలి. అదే శరణాగతి. ఏది చేసినా, ఏది చూసినా అంతా నీ అర్పితము అనుకోవాలి. ఏకర్మ చేసినా సర్వకర్మ భగవత్ప్రీత్యర్థం. నాలో ఉన్నది భగవంతుడే. అతనే ఈ పని చేస్తున్నాడు. ఆ విధమైన భావంతో ఉండాలి. నీవు

sri sathyasai vachanamrutam

ఏపని చేసినా ఎవరి తృప్తి కోసం చేస్తున్నావు? ఎవరో బయట వారి తృప్తికోసం కాదు. నీవు అన్నం తింటున్నావు. ఎవరి తృప్తికోసం? నీ తృప్తికోసమే. నీవు నిద్రపోతున్నావు. ఎవరి తృప్తికోసం? నీ తృప్తికోసమే. నీవు షర్టు వేసుకుంటున్నావు. ఎవరి తృప్తికోసం? నీ తృప్తికోసమే. Self అనేది అందరియందు ఉంటున్నది. అదే selflessness. కానీ దేహరీతిగా కాదు. ఆత్మరీతిగా. ఆత్మ అనే భావాన్ని పెట్టుకోవాలి.

కనుక అందరియందు ఉండినటువంటిది నేను. నేను అది మారనటువంటిది. అదే అహం అన్నారు. అహం దేహోస్మి కాదు. నేను దేహము కాదు. అహం జీవాస్మి కాదు. అహం బ్రహ్మాస్మి కాదు. అహం బ్రహ్మాస్మి అంటే there are two. I am with dual mind is halfblind. అహం. నేను. ఈ రకమైన స్థితికి నీవూ నేను ఒక్కటే. You and I are one is wrong. You and I are we. We and we are one. అక్కడా మనమిద్దరు ఇక్కడా మనమిద్దరు. ఇక్కడ నేను అక్కడ నీవు రెండు కలిసినటువంటిదే we. అందరూ ఒక్కటే అదే ఏకాత్మ భావము. ఏకోవసి సర్వభూతాంతరాత్మ. ఏకం సత్ విప్రాబహుధావదంతి. ఓమిత్యేకాక్షరం బ్రహ్మ. అన్నీ ఒక్కటే. ఆ ఒక్కటిని మాత్రం మనం వదలకూడదు. నీవు ఎన్నో పెట్టుకొని లక్షలకు కోట్లకు పోతుండావు. ఆ లక్షల కోట్లంతా ఒకటి నుండి వచ్చినవే. Here is one. Here is thousand. Thousand గొప్పదని అనుకుంటున్నావు. కాని one గొప్పది. 1+1 .... thousand అయిపోతుంది. ఒకటిలేకపోతే there is no thousand. I is hero world is zero. One is hero God. Hero is I. ఈ one లేకుండా ఎన్ని జీరోలు పెట్టినా జీరోస్. కనుక భగవంతుని ప్రక్కన పెట్టుకొని ఎన్ని పనులైనా చేసుకో. అన్నీ పవిత్రమే అయిపోతాయి. భగవంతుని దూరంగా పెట్టుకొని ఎన్ని పనులు చేసినా అవన్నీ నీవు లోకరీతిగా జయించవచ్చు. కానీ conscious నీవు తృప్తి పడవు. Hero becomes zero if he forgets God. ఎవడు భగవంతుని మరుస్తాడో వాడు zero. కనుక భగవంతుని పెట్టుకుని ఎంతైనా నీవు చేసుకో.

**భగవంతుణ్ణి ముందు పెట్టుకొండి**

పాండవులకు కౌరవులకు ఉన్న సన్నిహిత సంబంధ బాంధవ్యములను యోచించండి.

sri sathyasai vachanamrutam

పాండవులు ఎలాంటి కష్ట సమయములోనైనా కృష్ణా కృష్ణా. భార్యకు పరాభవము జరిగింది. కృష్ణా కృష్ణా అడవిలో ఆకులలములు మేస్తున్నారు. అప్పుడు కూడా కృష్ణా కృష్ణా. మనవాళ్లకు కొంచెం కష్టాలొస్తే భగవంతుడు నాకు కష్టాలిచ్చాడు ఆ కృష్ణుడే నాకు వద్దు సుఖాలు కనుక వస్తే ఇంక ఇంటినిండా ఫోటోలు పెట్టేస్తారు. దుఃఖము వస్తే ఫోటోలు తీసేస్తారు. ఇది కేవలం బలహీనత. ఇది నిజమైన భక్తి కాదు. కష్ట సమయంలోగాని నష్టసమయములోగాని, దుఃఖ సమయములోగాని faith is faith. ఎలాంటి పరిస్థితులలోనైనా కృష్ణుని ముందు పెట్టుకున్నారు. First God, next world, last I. I అనే దానిని last లో పెట్టారు. కాని కౌరవులేమి చేశారు? First I, next world last God. పాండవులంతా కృష్ణుని ముందుపెట్టుకొని యుద్ధంలో ప్రవేశించారు. అందువల్లనే వారికి విజయం కలిగింది. కౌరవులు కృష్ణుని వెనుక పెట్టారు. అంతా అపజయమే. కౌరవులు నూరుమంది అన్నదమ్ములు. ఒక్క తల అయినా నిల్చలేదు. పాండవులు ఐదుగురే. అందరూ క్షేమంగా ఉన్నారు. కారణం ఏమిటి? భగవంతుని ముందు పెట్టుకు వెళ్ళారు. కనుక భగవంతుడు ముందుకు లీడ్ చేస్తాడు. అందువల్ల వారు చక్కని ఆనందమును అనుభవించారు. విజయం సాధించారు. భగవంతుని ముందు పెట్టుకొని మీ విద్యను, మీ పనులను, మీ కర్తవ్యములను, మీ కర్మను మీరు ఆచరిస్తూ పొండి. కాని వెనుక మాత్రం పెట్టుకొని మీరు పోకండి. మీ వెంటనే, జంటనే, ఇంటనే, కంటనే పెట్టుకోండి. అది ఈనాటి పిల్లలకు అత్యవసరం.

ఈనాటి యువకులే రేపటి పౌరులు. రేపటి పౌరులే ఈదేశం మంచి చెడ్డలకు ఆధారము. దేశ సౌభాగ్యము కాపాడాలంటే విద్యార్థులకే తగిన సామర్థ్యము ఉంది. కనుక విద్యార్థులు మంచిగుణములు కలిగి పవిత్ర నడతలు కలిగి, తల్లిదండ్రులకు తగిన సంతోషాన్ని అందించేవారుగా తయారుకావాలి. ఎందుకోసం ఈనాడు మీ తల్లిదండ్రులకు సంతోషాన్ని ఇవ్వాలి? భవిష్యత్తులో నీవు సంతోషాన్ని అనుభవించటం కోసం. యద్భావం తద్భవతి. ఈనాడు తల్లిదండ్రులను బాధించినవాడు రేపు తన బిడ్డలచేత తాను బాధింపబడతాడు. రేపటి దినం నీకొడుకు నిన్నుకాళ్ళతో తంతాడు. కనుక మనమీనాడు తల్లిదండ్రులను గౌరవిస్తే రేపు మన పిల్లలు మనలను గౌరవిస్తారు. ఏ విత్తనం నాటామో అలాంటి చెట్టే మొలుస్తుంది. కనుక ముందు మనం బాగుపడాలంటే ఈనాడు మనం సరియైన గౌరవాన్ని అందించాలి. ఎందుకోసం



sri sathyasai vahini amrutam

గౌరవించాలి? నీ blood, నీ food, head, దుడ్డు నీ parents gift. అంతా పేరెంట్సుదే. అలాంటి parentsని మనం గౌరవించకుండా పోతే రాక్షసులం అలాంటివాడు చచ్చినవానితో సమానం. Living death. వాడు ఉండినా చచ్చినా వానితో సమానం. కాబట్టి ఈనాడు కాకుంటే రేపైనా ఆ ఫలితం తాను అనుభవిస్తాడు. పిల్లలు బాగా మనసులో పెట్టుకోండి. ఈ విధంగా ఉండి తల్లిదండ్రులకు తగిన సంతోషాన్ని ఇవ్వండి. అదే స్వామి కోరేది. స్వామిని మీరేమాత్రం చూడనక్కరలేదు. తల్లిదండ్రులను సంతోషపెడితే నన్ను సంతోషపెట్టినట్లే. మాతృదేవోభవ, పితృదేవో భవ, ఆచార్య దేవోభవ, అతిథి దేవోభవ. తల్లి దండ్రులను సంతోషపెడితే జగత్తునంతా సంతోషపెట్టిన వారమవుతాము. రాముడు ఎందుకు అరణ్యానికి వెళ్లాడు. పితృవాక్య పరిపాలన కోసం వెళ్ళాడు. చూశారా? తండ్రి ఆజ్ఞ శిరసావహించాడు. కనుక live for not living. పశుపక్ష్యాదులు కూడా జీవుస్తున్నాయి. Education should be for life not for living. ఆ విధమైన లక్ష్యమును మీరు పెట్టుకోవాలి.

**(తేది. 07-11-1989న భగవాన్ శ్రీ సత్యసాయిబాబావారి దివ్యోపన్యాసము)**

sri sathyasai vachanamrutam